

**గుండె ఆగిపోయినంత పనయింది బసవరాజుకి**

**అడుగులు ముందుకు పళ్లేదు. జేబులు ఓసారి తడివి చూసుకున్నాడు**

జేబులో వేసుకొన్న కొత్త రూపాయి బిళ్ల లేదు. ఆశగా అగ్గిపుల్ల గీసి కింద వెతికాడు దొరకలేదు.

"నో! అదలా పోడానికి వీల్లేదు. దాన్ని వెతికి తీరాలి దానికోసం ఎంత ఖర్చైనా పర్లేదు" అనుకొన్నాడు

చేతి గడియారం వేసి చూసుకొన్నాడు. తొమ్మిదిన్నరయింది

బసవరాజుండేది సరూర్ నగర్లో. ఆఖరి బస్సు పదిన్నరకుంది. సిటీకి సరూర్‌నగర్ దూరం కావటంచేత నారాయణగూడాలో ఓ గది అద్దెకులసుకున్నాడు బసవరాజు రచయిత. అంతేకాకుండా ఈ మధ్యనే వృత్తిలో అడుగు పెట్టిన చిన్న ప్లీడరు కూడాను. అంచేత కదలు రాసుకోడానికి గానీ. ఇతరత్రా జనాన్ని కలుసుకునే సౌకర్యార్థమేగానీ, ఓ అద్దె గది తీసుకోడం జరిగింది. రాత్రిపూట అద్దె గదిలో ఒంటరిగా పడుకోవడానికి అతనికి బయం కావడంచేత సరూర్‌నగర్లో అన్న గారింటి కెళ్లడం అలవాటు.

ఎనిమిదిగంటలవరకు అద్దె గదిలోనే కాట్ పైన పడి దొర్లాడు. ఎనిమిది ప్రాంతంలో మిత్రుడు సత్యంతో పాటుగా బయట కొచ్చాడు. బహుశా రూంలో పడిపోయుండాలి. వెనక్కివెళ్లి రూంలో చూడాలి. ఏమో? ఒకవేళ రోడ్డుమీద పడిపోయిందేమో? అది అప్రాల్ రూపాయి కాదు ప్రాణంకంటే ఎక్కువైంది.

లోచని పరిస్థితిలో చిక్కుకున్నాడు బసవరాజు.

సత్యం తనూ కలసి చిక్కడపల్లెలో మదూ నివాస్‌లో కాఫీ త్రాగారు. ఒకవేళ అక్కడ పడిపోయిందేమో.

చిక్కడపల్లికి, కోటీకీ, బస్సులు ఎక్కువే వున్నాయి. వై. ఎం. సి ఏ. దగ్గర్నించి రిక్షా ఎక్కి, చిక్కడపల్లి చేరాడు హోటల్లో తనూ, సత్యం కూర్చున్న టేబిల్ దగ్గర వెదికేడు. బసవరాజు హడావుడినీ, ఖంగారునీ చూసి, బేరర్ అడిగాడు

"ఏం సార్? ఏం పోయింది?" అని.

బసవరాజు వాడికేసి అనుమానంగా చూసేడు. చెబితే నవ్వుతాడేమో. అప్పరాల్ ఓ రూపాయి కోసం తను తల్లకిందులై పోవటం వాడికి నవ్వుగానే వుంటుంది కాని ఆ రూపాయి కున్న విలువ వాడికేం తెలుసు?

వందకాదు వేయికాదు ఎంత ఖర్చైనా ఫర్లేదు. ఆ రూపాయి బిళ్ల దొరికితే అంతే చాలు. తనకి సర్వ్‌చేసిన బేరర్‌ని పక్కకి పిలిచి అడిగాడు.

"చూడు బ్రదర్! చెప్పేది విను నవ్వి తేలికగా కొట్టిపారేయకు ఇక్కడ ఓ కొత్త రూపాయి బిళ్ళని పారేసుకొన్నాను నీకు దొరికితే ఇచ్చేయ్. కావాలంటే నీకు బహుమానంగా పదిరూపాయిలిస్తాను"

బసవరాజుని చూసి బేరర్‌కి నవ్వాలో ఏడ్వాలో తెలిలేదు రూపాయి కోసం పదిస్తానంటాడేమిటి వీడు పిచ్చివాడు కాదుగా అనే అనుమానంతో ఆ బేరర్ అడిగాడు.

"మీరు ఎర్రగడ్డ నించి వస్తున్నారా సార్?"

చాచిపెట్టి వాడి చెంపలు పగలకొట్టాలనిపిం ంది కానీ లేబర్‌తో పెద్ద పేచీ

''చూడు బేరర్! జోకులు తరవాతేద్దువుగానీ ఈ ప్రపంచాన్ని జయించి నా అరచేతుల్లో వుంచినా ా కవసరం లేదు నాకా రూపాయే కావాలంతే ావాలంటే పది గజాలకో కూలీని పెట్టి గాలిం చేస్తాను'' అని విసురుగా బయటికొచ్చాడు

బసవరాజులో టెన్షన్ భరించరానిదిగా వుంది క్కడికి అద్దె గది దగ్గరే గబగబా వెళ్లాడక్కడికి ాళం వేసివుంది సత్యం తాళం తీసుకున్నాడు ినిమాకి వెళ్ళొచ్చి పడుకుంటానన్నాడు కిటికీ లుపులుకూడా మూసేశాడు సత్తిగాడు ఏ సినిమాకి ోయాడో తెలిసినా బావుండును దగ్గర్లో ఏడు ినిమా థియేటర్లున్నాయి ఏ సినిమాకి చచ్చాడో ాస్కెల్ వెధవ

కడుపులో ఓ పక్క ఆకలి మరోపక్క బస్సు స్సవుతుందన్న బాధ అదీకాక చలికాలం చలి ంటిని తింటోంది పది దాటింది పోనీ యింటి ెళ్ళడం మానేసి హోటల్లో భోజనం చేసినా సుఖం ేదు సత్తిగాడొచ్చేదాకా రోడ్డుపైన లాటరీ ెట్టాలి అదీగాక వాడు దేన్నీ వెంటేసుకురాకుండా ంటరిగా వస్తాడన్న గ్యారంటీ లేదు పెళ్ళాం ట్టింటి కెళ్తేచాలు తన నెత్తికెక్కి ప్రాణం నేస్తాడు వెధవ

బసవరాజుకో ఐడియా వచ్చింది

గబగబ హోటల్ సుధాలో జొరబడ్డాడు క్కడి కందుబాటులోనూ, దగ్గరలోనూ వున్న ోటల్ అదే అందులో ప్లేటుమీల్ సౌకర్యం ంది తనదసలే బక్కప్రాణం కావటంచేత అది లు ఆ పూటకి తిండిపని పూర్తయిందనిపించు ని సుదర్శన్‌టాకీసులో తెలుగు సినిమా కెళ్ళాడు

సినిమా చూస్తున్నా బసవరాజు మనసు ాత్రం రూపాయిబిళ్ళమీదే వుంది సత్తిగాడు ాంకొస్తే రూపాయిబిళ్ళ వాడి కంట బడుతుంది దయం దాన్ని కాస్తా తాజ్‌లో మార్చేస్తాడు

అమ్మో! అలా జరిగితే ఏమన్నా వుందా?

తెరమీద ఏదో ఎడ్వర్టయిజ్‌మెంటులో ఓ మ్మాయి పళ్ళు బయటపెట్టి తెగనవ్వేస్తోంది అమ్మాయి బొమ్మని చూడగానే బసవరాజు కళ్ళ ందు ఆ స్థానంలో 'చిన్నమ్మ' కనబడింది

కళ్ళు పెద్దవి చేసి చూశాడు సందేహం లేదు న్నమ్మ

చిన్నమ్మ బసవరాజుకి దూరపు వరస ామయ్య కూతురు చిన్నమ్మంటే తనకి చచ్చేంత ఆ అమ్మాయంటే మరేదో 'ఇది' కూడా ంది కానీ ఒదేమిటో అర్థం కాకుండానే వుండి యిందతనికి

ఆ రోజు ఉదయం చిన్నమ్మ కాలేజీ కెళుతూ బడింది మొహంపైకి పడ్డ జుత్తుని ఎడం ్తో వెనక్కి తోసుకుంటుంటే చిన్నమ్మ నవ్వుతూ ంది

''ఏమిటేబాబు! ఈమధ్య మరీ మొహం ేశావ్'' అని

''అబ్బే! నాకేం అవసరం నిన్ను నేను రోజు స్తూనేవున్నాను'' అన్నాడు

''ప్చ్! పాపం! చిన్న ప్లీడర్‌గారికి క్షవరం చేయించుకోడానికి డబ్బుల్లేనట్లే వుంది'' అన్నది బ్యాగ్‌ని భుజం మార్చుకొంటూ

''ఏయ్ కోతీ! ఇన్‌సల్ట్ చేస్తున్నావ్? పరువు నష్టం దావా వేసి కోర్టు కెక్కించేస్తాను తెలుసా?''

చిన్నమ్మ గలగలమని నవ్వేసింది

''నాకేం! భయమా? అసలు విషయం చెబితే జడ్జిగారు కూడా ముందు నిన్ను చక్కగా క్షవరం చేయించుకొని మరీ కోర్టుకి రమ్మని ఆర్డరేస్తారు అప్పుడు అబ్బాయిగారి తిక్క వదిలిపోతుంది'

''నువ్వు రౌడీవైపోతున్నావ్ రేపు నీమొగుడి పోస్టులోకి ఎవడొస్తాడోగానీ రెండోరోజుకల్లా సన్యాసుల్లో కలసిపోతాడు''

''నేను రౌడీనైపోయేది నీ చెవులు పిండడానికే ఫైలు పెండింగ్‌లో వుంది కనక ఆ పోస్టు సంగతేదో తర్వాత ఆలోచిద్దాం ఇకపోతే నువ్వో పని చెయ్యాలిప్పుడు'' అంది

''ఏమిటి?''

''ఇప్పుడు నీకేం పనిలేదుగా''

''కోర్టుకెళ్ళాలి!''

''కోయ్ కోత కాసేపు రోడ్డుమీద, కాలేజీ అమ్మాయిలకి నీ వేషం చూపించి, అలసిపోయి అద్దె గదికి పోయి పడుకుంటావ్''

''నా ఇష్టం అయినా అవన్నీ నీకనవసరం.''

''నాకేదీ అవసరంలేదు నువ్వు నాతోపాటే మా కాలేజికి రా అందమైన అమ్మాయిల్తో చందా లిప్పిస్తాను చక్కగా క్షవరం చేయించుకొందూ గాని''

బసవరాజు చిన్నమ్మ కళ్లల్లోకి చూస్తూ అడిగాడు

''వాళ్లందరి సంగతి వదిలేసి పోనీ నువ్వెంతిస్తావో చెప్పు'' అని

''నేనా?'' అంటూ బ్యాగ్‌లోంచి కొత్త రూపాయిబిళ్ళ తీసి చూస్తూ వుంది

''రేపు క్షవరం చేయించుకోకుండా కనిపిస్తే ఆ పనేదో నేనూ మా తమ్ముడు కలిసి చేసేస్తాం''

''గుడ్! రేపు డిగ్రీ వచ్చేక ఉద్యోగం దొరక్కపోతే నువ్వూ, మీ తమ్ముడూ ఓ సెలూన్ పెట్టుకుందురుగాని'' అన్నాడు

''ఏడిసినట్టుంది జోకు వట్టి మాటలేనా, కాఫీ ఏమన్నా ఇప్పిస్తావా?'' అంది

ఇద్దరూ తాజ్‌లోకి నడిచారు

బసవరాజు నవ్వుకొన్నాడు తెరమీద సినిమా టైటిల్స్ పడుతున్నాయి చిన్నమ్మ అచ్చు డింపుల్ కపాడియా లా వుంటుందనుకొన్నాడు అంతలోనే ఛీఛీ అలాకాదు డింపుల్‌కపాడియానే చిన్నమ్మలా వుంటుందనుకొన్నాడు

సినిమా అయిపోయింది

సత్తిగాడు కనబడ్డాడు ప్రాణం లేచివచ్చింది బసవరాజుకి కానీ అంతలోనే మళ్లీ వుత్సాహం పోయింది సత్తిగాడి పక్కన ఎవతో వుంది

సత్యం మెల్లగా చెప్పాడు

''చిన్న కేసులే పంపించేసొస్తా'' అని తాళం యిచ్చాడు

రూంలో అడుగు పెడుతూనే కెవ్వున అరవా లనుకున్నాడు బసవరాజు లైటు వెలుగులో కోట్ పైన మెరుస్తోంది రూపాయిబిళ్ళ

''అమ్మయ్య'' అనుకొని దాన్ని చేతుల్లోకి తీసుకొని ముద్దుపెట్టుకొని ఒంకీకున్న పాంటు జేబులో దాన్ని పడేశాడు ఆ రాత్రి కంటినిండా నిద్రపోయాడు

ఉదయం డ్రెస్ చేసుకొంటుంటే సత్తిగా డన్నాడు

''ఒరే, తాజ్‌లో నాకు టిఫిన్ కాఫీ కొట్టించేసి పో! మన దగ్గర వున్నదంతా రాత్రి అది పట్టుకుపోయింది ఆపైన ఓ రూపాయిచ్చేళ్ళు ఆఫీసుకు పోవాలి''

''ఎవర్రా అది?''

''కేసని చెప్పానుకదరా! బి ఏ వెలగబెడు తుందిట హాస్టల్లో వుంటోంది అయినా

## ప్రకృతి కాంత

తిలకించా నీ పృథ్వి
పులకించే నా హృది
చల్లగ మెల్లగ తాకే తెమ్మరులు
అల్లన మెల్లన ఊగే పూలతలు
ఎగిసిపడే సముద్రపు టలలు
విరిగిపడే శీతలశైల శిలలు
తిలకించాను ఈ పృథ్వి
పులకించేను నా హృది
చిరుగాలి వినిపించు సప్తస్వరాలు
కుసుమాలు వెదజల్లు నూత్న పరిమళాలు
త్రుళ్ళుతు సాగే జలపాత ధ్వనులు
మలుపులలో సాగే సెలయేటి గలగలలూ

తిలకించాను యీ పృథ్వి
పులకించేను నా హృది
కోటి వీణల కోయిల స్వరజతులు
నాట్యమయూరి లయవిన్యాస గతులు
హరివిల్లులోని రంగుల హేల
కనుపించని దేవుని లీల
అవధిలేని అనుభూతులెన్నో
కరిగించెను ఈ పృథ్వి నేడు
తిలకించాను ఈ పృథ్వి
పులకించేను నా హృది

**టి వి ఎల్ హేమలతాదేవి**

నీకెందుకురా వివరాలు. రాయికీ ఆడదానికీ తేడా తెలీని వెధవ్వి." అన్నాడు సత్యం.

"ఏడిశావ్‌గానీ పద." అన్నాడు ఒంకికున్న పాంటు, షర్ట్‌ని పాక్‌చేస్తూ.

ఇద్దరూ రోడ్డుమీద కొచ్చారు. 'సేవ్‌డే' డ్రైక్లీనర్స్ షాపులో షర్టు, పాంటు పడేసి మెల్లగా తాజ్‌కి వెళ్లారు.

కాఫీ టిఫిన్ పూర్తయ్యాయి.

ఉలిక్కిపడ్డాడు బసవరాజు.

రూపాయిబిళ్ళ ! ! !

జేబులో లేదు.

సత్యాన్ని గొంతుపిసికి చంపాలనిపించింది. వెధవ ! వాడివల్లే యిన్ని కష్టాలు తనకి.

రాత్రికి రాత్రి వాడే యిన్ని తిప్పలు పెట్టాడు. ఇప్పుడూ వాడివల్లే జరిగింది. బసవరాజు హడావుడిగా నడుస్తూంటే అర్థంకాక నోరెళ్లబెట్టాడు సత్యం. రాత్రి రూపాయిని ప్యాంటు జేబులో వేశాడు. ఆ పాంటుని డ్రైక్లీన్‌కి వేశాడు. గబగబ షాపు కెళ్లాడు బసవరాజు.

"సారీ సార్ ! వాష్‌కి పంపేశాను." అన్నాడు.

"అక్కడికెళ్లి చూసే అవకాశం లేదా ?" నిరుత్సాహంగా అడిగాడు.

"అసలెందుకండి."

"నీకు తెలీదుస్వామి నా బాధ. అందులో... అందులో...",

"ఊఁ చెప్పండి అందులో ?"

"నా ప్రాణం వుందయ్యా బాబు. ఆ పాంటు నాకు అర్జంటుగా కావాలి"

"కష్టం సార్ సాయంత్రం వరకు మీ ప్రాణాన్ని నేను తెచ్చివ్వలేను" అన్నాడు వాడు.

"నీకెంత కావాలంటే అంతిస్తాను. వాష్ చేసేదెక్కడో చెప్పు ఆటోలో వెళ్ళొద్దాం" నీరసంగా అడిగాడు.

అది చిన్నమ్మ చేత్తో తనకిచ్చిన రూపాయి. తన కసలే సెంటిమెంట్సెక్కువ. ప్రతి వెధవతోటీ చెప్పాలంటే ప్రాణం పోతోంది.

చిన్నమ్మ రూపాయైతే యిచ్చింది కానీ పెద్ద ఫిట్టింగులో పెట్టేసింది తనని.

"నీకు రావటం కష్టమైతే ఆ కుర్రాడ్ని పంపించు మళ్లీ వాణ్ణి ఆటోలో పంపిస్తాను" అన్నాడు. డ్రైక్లీన్ షాప్ ప్రొప్రయిటర్ కుర్రాడ్నిచ్చాడు తోడుగా. వాడు దారిలో అడిగాడు. చిన్నవెధవేకదాని అసలు విషయాన్ని వాడికి చెప్పాడు బసవరాజు.

"ఒస్ ! అదా ! ఆ రూపాయి నాకు దొరికిందండీ" అని జేబులోంచీ తీసిచ్చాడు వాడు.

బసవరాజు ఆనందంతో పొంగిపోయాడు.

చటాల్న వాడి బుగ్గపైన ముద్దు పెట్టుకున్నాడు.

"నా సెంటిమెంటుని కాపాడావురా బాబు, వచ్చి నీ కడుపున అర్జంటుగా పుట్టినా నీ ఋణం తీరదు" అంటూ వాడి చేతిలో ఓ అయిదు రూపాయిల కాయితం పెట్టి మళ్లీ వాడ్ని ముద్దు పెట్టుకుంటున్నాడు. వాడు తెల్లబోయి చూశాడు బసవరాజుని.

## అసలే సెంటిమెంటు

— చిన్నమ్మ అంతా వింది.

విని అందంగా నవ్వింది. అప్పుడు చిన్నమ్మ కళ్ళల్లోను ఓ వెలుగు ఎదుటివాడి కళ్ళు పోయేలా మెరిసింది. ఆ మెరుపు మాయం అయినాక... మళ్లీ నవ్వి... అన్నదికదా —

"నువ్వింత ఫూల్ వనుకోలేదు బావా !"

"పైగా నేను ఫూల్నా ! వెధవ రూపాయిచ్చి నాచేత పధ్నాలుగురూపాయల పావలా ఖర్చుపెట్టించావ్ !" అన్నాడు.

చిన్నమ్మ ఆసక్తిగా చూసింది.

"ఎందుకు బావా నీకా రూపాయంటే అంత యిష్టం ?"

"నీ చేతుల్లోంచి నాదగ్గర కొచ్చింది కనక. అంచేత దాన్ని ప్రాణంతో సమానంగా నేను చూసుకోవల్సిన బాధ్యత నాపైన వుంది కనక. నువ్వంటే నాకేమిటో, అదేమిటో తెలీడంలేదు. అసలే సెంటిమెంటు..."


చిన్నమ్మ తలొంచుకుంది. అటుపైన ఓసారి ఆకాశంలో వున్న చందమామని చూసి, ఆ చందమామని చూసినంత ముచ్చటగానే అతనికేసి చూస్తూ,

"నేనంటే నీకంత యిష్టమా బావా ?"

"ఏం నీకు లేదా ?" భయంగా అడిగాడు.

"నువ్వంటే నాకిష్టంలేకపోతే వంటరిగా ఇలా వెన్నెట్లో డాబాపైన కూర్చుని ఎలా మాట్లాడతాను బావా ?" అంది.

'రాజువెడలె'లో శోభన్, జయసుధ



[అయ్యా ! కథ తేలిపోతోంది. ఇలా తేలిపోడానికి వీల్లేదు. అలా తేలిపోతే ఇది సోంబాబు రాసిన కథ కాదు. ఆనక కథకి అందమైన ముగింపు కావాలి. ఇక్కడా అమ్మాయికీ అబ్బాయికీ యిష్టమైంది. ఇద్దరూ అయినవాళ్లే. పెద్దవాళ్లుకూడా పేచీపెట్టరు. కథ పెళ్లి దశకు వచ్చేసింది. ఆరోజె ముహూర్తం సార్ !]

పెళ్లి పందిరి కోలాహలంగా వుంది. మంగళ వాద్యాలు, బ్యాండుమేళాలు, ఒకళ్ల నొకళ్ల గౌరవించుకోడాలు. పురోహితుడు మంత్రాలు, తంత్రాలు అన్నీ బ్రహ్మాండంగా జరుగుతున్నాయి.

"పెళ్లికొడుకుని తీసుకురండి." పురోహితుడు అరిచాడు.

కొన్ని క్షణాల తర్వాత ఎవరో పరిగెత్తుకొచ్చి చిన్నమ్మ తండ్రి చెవిలో వూదారు.

"పెళ్లికొడుకు కనబడ్డం లేదు" అని, నాయుడుగారు కంగారుగా లేచారు.

పెళ్లిపందిర్లో, మీద, పైనా కింద, వంటింట్లో, స్టోర్ రూంలో, బాత్‌రూంలో, బెడ్‌రూంలో, డార్క్‌రూంలో, బీరువాల్లో వెదికేరు. బసవరాజు జాడలేదు.

నాయుడుగారు చిన్నమ్మని అడుగుతున్నారు.

"ఏం తల్లీ ! అబ్బాయితో నువ్వుగానీ ఏవన్నా తగాదా పడ్డావా ?" అని చిన్నమ్మ నోరెళ్ళబెట్టింది. అసలేం జరిగిందో అర్థం కాలేదు. ఒకవేళ తనని చేసుకోడాని కిష్టంలేక, అభాసుపాలు చేడంకోసం ఇలా చేసాడు అన్న సందిగ్ధంలో పడిపోయింది.

అంతలో చిన్నమ్మ తమ్ముడూ చిన్నాడు పరుగెత్తుకొచ్చాడు.

"నాన్నా! బావ విడిదిలో వున్నాట్ట" అన్నాడు.

చిన్నమ్మ అంది.

"ఉండండి నాన్నా ? నేను వస్తాను" అంది కారెక్కి. బసవరాజుని ఎడాపెడా వుతికిపారేయాలనుంది.

కారు విడిది చేరుకొంది.

గుమ్మంలో నించొన్న చిన్నమ్మ నోట మాట లేకుండా నించొండిపోయింది.

బసవరాజు సూటికేసులోంచి బట్టల్ని తీసి విసిరికొడుతున్నాడు. అతను దేన్నో వెదుకుతున్నాడు.

నాయుడుగారు చిన్నమ్మ మొహంకేసి చూసారు.

చిన్నమ్మ మొహంలో రంగులు మారాయి. అంతలోనే ఫక్కుమని నవ్వేసింది చిన్నమ్మ. నవ్వి నవ్వి అలిసిపోయింది చిన్నమ్మ.

బసవరాజు కంగారుగా తలెత్తి చూశాడు.

చిన్నమ్మ, మామయ్య, చిన్న బావమరిది చిన్నోడు నించొనున్నారు.

"ఏమిటల్లుడు వెదుకుతున్నావ్ ?" అడిగారు నాయుడుగారు.

"నువ్వు పారేసుకొన్న రూపాయి నా దగ్గరుంది బావా" అంది చిన్నమ్మ.

రూపాయి కథేమిటో అర్థంకాకపోయినా.

బసవరాజు సిగ్గుపడుతూ వాళ్ల నమస రిస్తూంటే నాయుడుగారు కారుకేసి దారితీసారు. ●